
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 14-03-2026 సంపుటి : 1 సంచిక : 182 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## సీఈసీ అభిశంసనకు విపక్షాల నోటీసులు

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తులో అధికార భాజపాకు ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.
- ఈ క్రమంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.
- ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభల్లో అభిశంసన తీర్మానం నోటీసులు అందజేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.




నోటీసులపై 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపీలు సంతకాలు చేసినట్లు సమాచారం.

### అమెరికా 'అబ్రహం లింకన్'పై దాడి..

## ప్రకటించిన ఇరాన్

అమెరికా విమాన వాహకనౌక అబ్రహం లింకన్‌పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. తమ బాలిస్టిక్ క్షిపణులు ఈ యుద్ధ విమానాన్ని ఢీకొట్టాయని వెల్లడించింది. దాంతో అది పనిచేయడం లేదని, గల్ఫ్ జలాల నుంచి వెనక్కి తగ్గిందని పేర్కొంది. అయితే అమెరికా ఈ ప్రకటనను తోసిపుచ్చింది. ఇరాన్‌పై అమెరికా చేస్తోన్న 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'కి ఈ నౌక మద్దతు ఇస్తూనే ఉందంటూ ఇరాన్ ప్రకటనలను ఖండించింది.



## తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం


- మంత్రివర్గ నిర్ణయాలు ఇలా..
- రాజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
- చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు.
- దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు.
- మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు.



ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశం చేసింది. అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల (నూణ) టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు.

## జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం.. గిరిజన పల్లెలో పవన్ కళ్యాణ్ వేడుకలు.

- పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో పవన్ పర్యటన
- ప్రధానమంత్రి జన్ మన్ (అడవితల్లి బాట) ద్వారా నిర్మించిన రోడ్ల పరిశీలన
- నిర్మాణం పూర్తయిన రహదారుల ప్రారంభోత్సవం
- ప్రజలతో మాటా-మంతి



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం (మార్చి 14) వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. రేపు (శనివారం) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు.తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు.కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

## ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఇవాళ ఉదయం డయాలసిస్ చేయించుకునేందుకు నిమ్స్‌కు వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో పడిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో 1943లో హెచ్‌జే దొర జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎకనమిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన.. 1965లో ఐపీఎస్‌లో చేరారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, సమర్థవంతమైన పోలీసింగ్ ద్వారా హింసను తగ్గించేందుకు విశేష కృషి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గానూ 'పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ' అవార్డు లభించింది. ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకున్న ఆయన హైదరాబాద్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా తన ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఆ తర్వాత కృష్ణా జిల్లా ఎస్పీగా పని చేశారు. సీబీఐలో ఎస్పీగా పని చేసిన సమయంలో అంతర్రాష్ట్ర, ఆర్థిక నేరాలను ఛేదించడంలో నైపుణ్యం సంపాదించారు. స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గానూ, సీఐడీ హెడ్‌గానూ సేవలందించారు. 1996 నవంబర్‌లో ఏపీ డీజీపీగా నియమితులై.. ఫిబ్రవరి 2002 వరకు ఐదేళ్లకుపైగా ఆ పదవిలో కొనసాగారు. డీజీపీగా పదవీ విరమణ చేసిన తర్వాత, సెప్టెంబర్ 11, 2002న సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గానూ సేవలందించారు. అవినీతి నిర్మూలన, ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత కోసం ఆయన కృషి చేశారు.

## నెక్స్ట్ జెన్ టెక్నాలజీతో అమరావతి బిట్స్

ఏపీ రాజధాని అమరావతిలో బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు. బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు. క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు. రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు. క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు.



"నెక్స్ట్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది. వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి" అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న శాసనసభ్యులు ముత్తుముల






**గిద్దలూరు:ప్రజలకి చేరువ**
గిద్దలూరు పట్టణంలోని షాదిఖానా ఫంక్షన్ హాల్ నందు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షానేషా వలి గారి ఆహ్వానం మేరకు నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శాసనసభ్యులు ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ఉపవాసం (రోజ) ఉన్న ముస్లిం సోదరులకు స్వయంగా భోజనం వడ్డించినారు వారితో కలిసి అల్పాహారం స్వీకరించినారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సమాజంలో అన్ని మతాల మధ్య సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు, కౌన్సిలర్ లు , వార్డు ఇంచార్జ్ లు,పార్టీ నాయకులు తదితరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

# యువ భారత్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**
మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండలం గొబ్బూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న సుమారు 30 మంది బాలబాలికలకు యువ భారత్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష మెటీరియల్ ప్యాడ్, పెన్నులు పెన్సిల్స్ మరియు స్కేల్ లను అందించారు. యువ భారత్ సొసైటీ అధ్యక్షులు జీవీ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి మరియు పదవ తరగతికి వస్తున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ పరీక్షా కిట్లను అందజేయడం జరిగింది, పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నతమైన చదువులు చదివి వారు చదువుకున్న పాఠశాలకు, తమ గ్రామానికి, దేశ ప్రజలకు ఉపయోగపడాలని విద్యార్థులకు



సూచించారు, అలానే పేద విద్యార్థులకు ఈ సొసైటీ ఎప్పుడు అండగా ఉంటుందని అలానే ఉన్నతమైన చదువులకు సహకరిస్తుందని మున్ముందు అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో పేద విద్యార్థుల కోసం పదవ తరగతి పరీక్షల దృష్ట్యా అవసరమైన మెటీరియల్



అందించినందుకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు కాసిం గారికి గ్రామ పెద్దలు కడియం రామయ్య, బత్తుల పాలంకయ్య మరియు పాఠశాల సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

# మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభ




**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**
కనిగిరి ఏపీ ఆదర్శ పాఠశాల నందు పదవ తరగతి విద్యార్థుల కొరకు సరస్వతీ పూజ అనంతరం ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు. కాంట్రాక్టర్ కృష్ణారెడ్డి పరీక్షకు అవసరమైన అట్టలను బహుకరించగా పాఠశాల నందు చదివిన గుర్తుగా నవీన వాసంతి తండ్రి ఆంధ్ర శ్రీను పెన్నులను విద్యార్థులకు అందించి తమ దాతృత్వం చాటుకున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా జన విజ్ఞాన వేదిక నాయకులు గయాజ్ చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ఏర్పాటుచేసిన మోటివేషన్ స్పీచ్ విద్యార్థులను ఎంతగానో ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసీ పద్మావతమ్మ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను చక్కగా వినియోగించుకొని ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు విద్యా కమిటీ చైర్మన్ కమిటీ చైర్మన్ పందిటి మోహన్ మాట్లాడుతూ ఏపీ మోడల్ స్కూల్ ప్రారంభం నుండి మండల స్థాయిలోనూ,జిల్లా స్థాయిలోనూ కార్పొరేట్ పాఠశాలకు దీటుగా నిలుస్తున్నదని ఈ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు తల్లితండ్రుల కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు ఈ క్రమంలో కాంట్రాక్టర్ కృష్ణారెడ్డిని 2000 లీటర్ల విద్యార్థులు తాగేందుకు వీలుగా స్టీల్ వాటర్ ట్యాంకును అడగగా అందజేస్తామని తెలిపారు అడగగానే ఫ్యాడ్స్, పెన్నులు అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తన తమ అనుభవాలను పంచుకోవడంతో పాటుగా వివిధ నృత్యాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులతో పాటుగా ఇతర ఉపాధ్యాయులు కూడా పాల్గొని సభను విజయవంతం చేశారు

# తన్నీరు ఆదిశేషులు చిత్రపటానికి నివాళులర్పించిన వైయస్సార్సీపి ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్

**కందుకూరు : ప్రజలకి చేరువ**
మోపాడు పంచాయతీ లో వైస్సార్సీపీ సీనియర్ నాయుకులు తన్నీరు అదిశేషులు ఇటీవల అనారోగ్యంతో మరణించడం తో శుక్రవారం వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారికుటుంబ సభ్యులు లను పరామర్శించిన మాజీ శాసన సభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ మరియు మోపాడు పంచాయతీ లోని వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వడ్డీ పాలెం అంగన్వాడి కేంద్రంలో మహిళా దినోత్సవం

– సూపర్వైజర్లు ఎస్ కె. షకీలా,యు.ప్రభావతి




**కందుకూరు : ప్రజలకి చేరువ**
కందుకూరు ప్రాజెక్టు సిడిపిఓ ఆదేశాల మేరకు ఏ సెక్టార్ వడ్డీ పాలెం అంగన్వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవం 20 రోజుల క్యాలెండర్ 13వ రోజు మహిళల యొక్క సమస్యలు గృహహింస చట్టాలు వాటి అమలు మహిళలు ధైర్యంగా ఎదుర్కోవాల్సిన విధానాలు వారికి తెలియజేయడమైనది మహిళల్లో వచ్చే అనారోగ్య సమస్యలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు ఆహార పద్ధతులు సమతుల్ ఆహారం గురించి ప్రజలందరికీ తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంకు సూపర్వైజర్ యు ప్రభావతి సూపర్వైజర్ ఎస్కే షకీలా అంగన్వాడీ టీచర్స్ రమా శ్రీదేవి , కేశవ కుమారి మరియు ఆ సెంటర్ పరిధిలోని తల్లులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

# అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల

**కందుకూరు : ప్రజలకి చేరువ**
వ్యవసాయ రంగానికి జీవం పోయడంలో, రైతులను ఆదుకోవడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుంటున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడత నిధుల విడుదల కార్యక్రమం




కందుకూరులోని కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాగేశ్వరరావు, నియోజకవర్గంలోని 31,853 మందికి సంబంధించి 13.88 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రైతులకు మెగాచెక్కును అందించారు. అంతకుముందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంజూరైన రెండు మినీ ట్రాక్టర్లను రైతులకు పంపిణీ చేశారు. హార్టికల్చర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్గానిక్ ఫుడ్ స్టాల్స్ ను పరిశీలించారు. అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులతో కలిసి ఎమ్మెల్యే వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మండలంలోని 7,745 మంది రైతులకు 4.52 కోట్లు, గుడ్లూరు మండలంలోని 6,632 మంది రైతులకు 3.88 కోట్లు, వలేటివారిపాలెం మండలంలోని 6,365 మందికి 3.68 కోట్లు, లింగసముద్రం మండలంలో 5,764 మందికి 3.28 కోట్లు, ఉలవపాడు మండలంలో 5,347 మంది రైతులకు 2.96 కోట్లు విడుదల అయ్యాయని తెలిపారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం 12.74 కోట్లు, కేంద్ర ప్రభుత్వం 5.58 కోట్లు కేటాయించిందని చెప్పారు.

అన్నదాత సుఖీభవ పథకం కింద ఏపీలోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేలు ఇస్తామన్న సూపర్ సిక్స్ హామీని సూపర్ హిట్ చేస్తూ ఈ ఏడాది చివరి విడతగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరావు చెప్పారు. 2025-26 సంవత్సరానికి రైతులకు మొత్తంగా 8,985.41 కోట్లు ఇస్తుండగా, ఇందులో రాష్ట్ర వాటా 6,560 కోట్లు, కేంద్ర వాటా 2,425 కోట్లు ఇస్తోందన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు, ఎరువులు అందజేయడంతోపాటు అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తోందని ఎమ్మెల్యే నాగేశ్వరావు వివరించారు. రాష్ట్ర ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు, ప్రకాశం జిల్లాకు నీరు తీసుకురాబోయే వెలుగొండ ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. గతంలో పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టా ప్రాంతానికి నీరు తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడు ని పేర్కొన్నారు. వృధాగా సముద్రం పాలయ్యే నీటిని, రైతులకు ఉపయోగపడేలా చేయాలన్న ఉద్దేశంతో చంద్రబాబు కొత్త పథకాలకు శ్రీకారం చుడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంతగా కష్టపడుతున్న ఆయనకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలపాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్, ఐఎంసి సభ్యుడు బత్తిన సింహాద్రి, సిటిఆర్ఐ సీనియర్ శాస్త్రవేత్త అనురాధ, సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ రావు, వ్యవసాయ శాఖ ఏడి శేషారెడ్డి, హార్టికల్చర్ ఏడిఏ జ్యోతి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పూరిమిట్ల గురునాథం, మాదాల లక్ష్మీనరసింహం, నియోజవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజవర్గ బిజెపి అధ్యక్షుడు ఘట్టమనేని హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాల అభివృద్ధికి దాతల సేవలు ప్రశంసనీయం

**- పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందజేసిన తోట శ్రీనివాసులు**
**- పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతులు ప్రకటించిన పులి రామచంద్రారెడ్డి**
**- దాతలను అభినందించిన ఎంఈఓ రాజాల కొండారెడ్డి**

**చంద్రశేఖరపురం,ప్రజలకు చేరువ,**
మండలంలోని ముండ్లపాడు ఆదర్శ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు దాతలు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం గ్రామానికి చెందిన తోట శ్రీనివాసులు సుమారు రూ.25 వేల విలువ చేసే సౌండ్ సిస్టమ్ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ రాజాల కొండారెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌండ్ సిస్టము ను అందజేసి దాత శ్రీనివాసులను పాఠశాలకు రంగులు వేయించిన పులి రామచంద్రారెడ్డిని అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ఎంతో ప్రోత్సాహకరమని అన్నారు. మండలంలోని పాఠశాలల్లో ముండ్లపాడు ఆదర్శ పాఠశాలకు దాతల సహకారం అధికంగా లభించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో గ్రామ ప్రజలు చూపుతున్న ఆసక్తి ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న ప్రతి దాతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలకు రంగులు వేయించి అభివృద్ధికి తోడ్పడిన గ్రామానికి చెందిన పులి రామచంద్రారెడ్డిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. గ్రామస్తులతో కలిసి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు కె చెన్నయ్య ను అభినందించారు పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, గ్రామస్తులు , దాతలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి పనిచేయడం వల్ల విద్యార్థులకు పాఠశాలలో మంచి వాతావరణం ఏర్పడుతుందని అన్నారు ఈ సందర్భంగా సి ఎస్ పురం ఎస్టీ ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ఆంటోని మాట్లాడుతూ పులి రామచంద్రారెడ్డి విద్యార్థుల ప్రోత్సాహానికి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు తన సొంత గ్రామానికి మాత్రమే కాకుండా మండలంలోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రోత్సాహ కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని తెలిపారు మండలంలోని ప్రతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు వరుసగా రూ.15,000, రూ.10,000, రూ. 5,000 లు నగదు అందజేయనున్నట్లు ప్రకటించడం విద్యార్థుల్లో పోటీ భావనను పెంచి మెరుగైన ఫలితాలను సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు దాత పులి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు విద్యార్థులు ప్రోత్సాహం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు సహకారం నిరంతరం కొనసాగుతుందని అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె చెన్నయ్య మాట్లాడుతూ దాత తోట శ్రీనివాసులు అందజేసిన సౌండ్ సిస్టం వల్ల పాఠశాలలో జరిగే సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు మరింత సక్రంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని అన్నారు అలాగే పులి రామచంద్రారెడ్డి పాఠశాలకు రంగులు వేయించడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నగదు బహుమతులు ప్రకటించడం అభినందనీయమని అన్నారు పాఠశాలకు సహకరించిన దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో సి ఎస్ పురం ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంటోనీ, పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ పులి రామచంద్రారెడ్డి, దాత తోట శ్రీనివాసులు, నారపురెడ్డి మాలకొండ రెడ్డి, యడ్ల ప్రసంగి, దర్శి రాజా, పలువురు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బలమైన పార్టీ కమిటీలను నిర్మించాలని నాయకులకు దిశానిర్దేశం చేసిన వైయస్సార్సీపి ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు : ప్రజలకు చేరువ**
మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులతో కమిటీ నిర్మాణాల సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయి కమిటీల నిర్మాణం గురించి చర్చించడం జరిగింది. గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన కమిటీలను నియమించాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు,కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీని బలంగా తీర్చిదిద్దేందుకు అందరం ఐకమత్యంగా పనిచేద్దాం అని పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను భుజాన వేసుకొని మోసిన కార్యకర్తలను గుర్తు ఉంచుకొని పనిచేద్దాం అని అన్నారు. మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని విస్తృతంగా నిర్మాణం చేయుటకు నాంది పలుకుదామన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా నిలుస్తాం నాయకుల మధ్య ఎటువంటి అభిప్రాయ భేదాలకు తావు లేకుండా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కలిసి పని చేయాలని సూచించారు. సమావేశ అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలను అప్యాయంగా పేరుపేరునా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాబోయే రోజుల్లో అందరికీ మంచి జరుగుతుందని భరోసా కల్పించడం జరిగింది.

## డిగ్రీ కళాశాలలో ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకం అవగాహన సదస్సు



**ఉలవపాడు : ప్రజలకి చేరువ**
ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కేంద్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టినటువంటి ప్రధానమంత్రి విద్యాలక్ష్మి పథకం గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ పథకం ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులైనటువంటి విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించుటకై కావలసినటువంటి ఆర్థిక భరోసాని ప్రభుత్వం వారు కల్పిస్తున్నారని విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ డి. సుజాత గారు తెలియజేశారు. అదే విధంగా ఈ పథకం గురించి ఉలవపాడు గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు కళాశాల అధ్యాపకులు అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విద్యార్థినీ మరియు విద్యార్థులకు సూచించారు.

## బలమైన పార్టీ కమిటీలను నిర్మించాలని నాయకులకు దిశానిర్దేశం చేసిన వైయస్సార్సీపి ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్

**కందుకూరు : ప్రజలకి చేరువ**
మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులతో



కమిటీ నిర్మాణాల సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామస్థాయి కమిటీల నిర్మాణం గురించి చర్చించడం జరిగింది. గ్రామాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలమైన కమిటీలను నియమించాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు,కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ మాట్లాడుతూ పార్టీని బలంగా తీర్చిదిద్దేందుకు అందరం ఐకమత్యంగా పనిచేద్దాం అని పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీ జెండాను భుజాన వేసుకొని మోసిన కార్యకర్తలను గుర్తు ఉంచుకొని పనిచేద్దాం అని అన్నారు. మన నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీని విస్తృతంగా నిర్మాణం చేయుటకు నాంది పలుకుదామన్నారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వారికి పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా నిలుస్తాం నాయకుల మధ్య ఎటువంటి అభిప్రాయ భేదాలకు తావు లేకుండా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కలిసి పని చేయాలని సూచించారు. సమావేశ అనంతరం వివిధ మండలాల నుంచి వచ్చిన కార్యకర్తలను అప్యాయంగా పేరుపేరునా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాబోయే రోజుల్లో అందరికీ మంచి జరుగుతుందని భరోసా కల్పించడం జరిగింది.

## పేకాట శిబిరంపై పోలీసుల మెరుపు దాడి పదిమంది అరెస్ట్, రూ. 56,000 నగదు స్వాధీనం

**అర్థవీడు : ప్రజలకి చేరువ**



సమాజంలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టబోమని పోలీసులు హెచ్చరించారు. మార్కాపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా సాగుతున్న నిఘాలో భాగంగా, అర్థవీడు మండల పరిధిలోని కాకర్ల డ్యామ్ సమీపంలో గల అటవీ ప్రాంతంలో పేకాట శిబిరం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది.ఈ సమాచారంతో కంభం సిఐ ఆధ్వర్యంలో తన సిబ్బంది మరియు అర్థవీడు ఎస్ఐ కలిసి శనివారం ఆకస్మికంగా పేకాట శిబిరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో మొత్తం పదిమంది పేకాట రాయుళ్లను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 56,000 నగదుతో పాటు పేకాట సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిపై కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం వారిని గౌరవప్రదమైన కోర్టు ముందు హాజరుపరుస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు ఎవరైనా ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, ఎక్కడైనా ఇలాంటి పనులు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## కేజీబీవీ పదో తరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**- దాతలను అభినందించిన ప్రిన్సిపాల్ షేక్ రేష్మ**

**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**



మండల కేంద్రంలోని చంద్రశేఖరపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో పదో తరగతి చదువుతూ పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థినీలకు దర్శిగుంటపేట గ్రామానికి చెందిన నేదురుమల్లి మనోరమ్మ జ్ఞాపకార్థంగా ఆమె కుటుంబ సభ్యులు పరీక్షలకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేశారు. శుక్రవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నేదురుమల్లి కిరణ్, నేదురుమల్లి ఐజాక్ పాల్గొని విద్యార్థినీలకు పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్సులు మరియు ఇతర పరీక్షలకు అవసరమైన సామాగ్రిని పంపిణీ చేశారు.పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థినీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలను రాయడానికి వీలుగా ఈ సామాగ్రిని అందించడం జరిగింది. పరీక్షల సమయంలో అవసరమైన సామాగ్రి అందడంతో విద్యార్థినీలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ షేక్ రేష్మ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే కీలక దశ అని అన్నారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థినీలకు అవసరమైన సామాగ్రిని అందించడం ద్వారా వారికి మరింత ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది , విద్యార్థినీలు పాల్గొన్నారు

## పదో తరగతి విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు ఎంతో ఉపయోగం

**- విద్యా కమిటీ చైర్మన్ వెంకటరమణ**



**చంద్రశేఖరపురం, ప్రజలకు చేరువ**
ప్రస్తుత 2025--26 విద్యా సంవత్సరంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు రాబోయే 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బ్రిడ్జి కోర్సును సద్వినియోగం చేసుకోవాలని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ముద్దులూరి వెంకటరమణ విద్యార్థులకు సూచించారు. మండలంలోని అంబవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం మంజూరు చేసిన బ్రిడ్జ్ కోర్సు ను శుక్రవారం ప్రారంభించారు ఈ సందర్భంగా అంబవరం కొత్తపల్లికి చెందిన దాతలు ముప్పాళ్ళ భరత్, రమ్య దంపతులు అందజేసిన 2026-27 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదవబోయే 55 మంది విద్యార్థులకు సుమారు రూ. 5,000 విలువ గల పరీక్షా సామగ్రి, చేతిరాతను మెరుగుపరచుకునే ప్రత్యేక వస్తువులను వి.బైలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుంటిమడుగు లక్ష్మీనారాయణ దాత తరపున అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు పాఠశాలల మాదిరిగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ముందుగానే విద్యాబోధనలు ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు బ్రిడ్జి కోర్సు ద్వారా విద్యార్థులు ముందుగానే పాఠ్యాంశాలను అవగాహన చేసుకుని పదవ తరగతి పరీక్షలకు సిద్ధం కావడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు విద్యార్థుల్లో పోటీ తత్వ భావన పెంపొందించి విద్యా నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి ఆహ్వానం



**కందుకూరు, : ప్రజలకి చేరువ**
ఆంధ్ర రాష్ట్ర సాధకులు అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతివనం, అందులో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 16వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ వేడుక జరుగుతుంది.ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ సూచనతో, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి ప్రారంభోత్సవ ఆహ్వానం అందింది. కందుకూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆహ్వాన పత్రికను అందించగా కార్యక్రమానికి తప్పక హాజరవుతానని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# పరీక్ష కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజలకి చేరువ

పోలవరం నియోజకవర్గంలోని 10వ తరగతి విద్యార్థులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరీక్ష కిట్లు అందజేశారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేలా ప్రోత్సహించేందుకు సీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు పరీక్ష కిట్లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు,ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2,555 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష కిట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు పరీక్ష కిట్లను అందజేశారు. అనంతరం నూతిరామన్నపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేరుగా విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేసి వారికి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.విద్యార్థులకు అందజేసిన పరీక్ష కిట్లలో ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్‌లు, షార్పెనర్, జామెంట్రీ బాక్స్ వంటి పరీక్షలకు అవసరమైన అన్ని సామగ్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కిట్లు విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు





క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారా తమ కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం అందరూ కలిసి వారికి మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం-రైతన్నలకు వరం

**– జిల్లాలో మూడవ విడతగా రూ 89.85 కోట్లు 1,60,968 రైతులకు లబ్ధి**





ప్రజలకి చేరువ

అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్" మూడవ విడత కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు.నూజివీడు నియోజకవర్గం 35,529 మంది రైతులకు రూ 19.77 కోట్లు, ముసునూరు మండలం 8,205 మంది రైతులకు రూ 4.64 కోట్లు నమూనా చెక్కులను మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటే.. రాష్ట్రం ఆనందంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం రైతుకి అన్నివిధాలుగా వెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ 14 వేలు కలిపి మొత్తంగా రూ 20 వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరపున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతులు మీద, వ్యవసాయం మీద ఎంతో శ్రద్ధ ఉందని, దీని దృష్టిలో పెట్టుకుని చింతలపూడి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, దీనివల్ల ఈ ప్రాంత సుమారు 2 లక్షలు ఎకరాలకు సాగునీరు, 10 నుండి 15 వేలు మంది రైతులకు మేలు జరుగుతుందని, ఈ ప్రాంత భూములకు మంచి విలువ పెరుగుతాయని ఆలోచనతో ఆరోజు ఒక మంచి కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. గత ప్రభుత్వం చింతలపూడి ప్రాజెక్టు పనులు గాలికి వదిలేసారని రూ 4 వేల కోట్లు బూడిదలో పోసిన పన్నీరు చేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చంద్రబాబుకి పేరు వస్తుందని గత పాలకులు విషపు ఆలోచనలుతో ప్రాజెక్టు పనులు పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే చింతలపూడి ప్రాజెక్టుకు ఉన్న కేసులు సుప్రీంకోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు తేగలిగామని అన్నారు. త్వరలో చింతలపూడి ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు చిరకాల కోరికను నెరవేర్చి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాలువలు, చెరువులు, డ్రైన్ల నిర్వహణను పట్టించుకోని కారణంగా చిన్నపాటి వర్షాల కారణంగా గ్రామాలు ముంపునకు గురయ్యేవన్నారు. జలధార కార్యక్రమం కింద ఏప్రిల్ 1వ తేదీ నుండి 90 రోజులపాటు కాలువలు, చెరువులు, డ్రైన్ల నిర్వహణ పనులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను రూ 1654 కోట్లను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. నాడు రైతులు పండిన ధాన్యమును సొమ్మును 6 నెలల వరకు రైతులకు జమ అయ్యేదికాదని, .నేడు కూటమి ప్రభుత్వంలో రైతులు ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకోవడంతోపాటు 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీపై వ్యవసాయ ఆధునిక యాంత్రికరణ పరికరాలు వంటివి ఎన్నో ఎగ్గొట్టి వ్యవసాయ శాఖను మూత వేసి రైతులను గాలికి వదిలేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు క్షేమం, సంక్షేమమే ధ్యేయంగా రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వానికి రైతాంగం అంతా ఆశీర్వదించాలని మంత్రి కొలుసు పార్థసారథి కోరారు.జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హులు అయిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ-4 పిఎం కిసాన్ మూడవ విడత రూ 6 వేలు సాయం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఎక్కడయినా ఒకటి లేక రెండు పడకపోయినా ఆందోళన చెందవద్దని, సంబంధిత సచివాలయంలో గాని తహశీల్దారు కార్యాలయంలో సంప్రదించాలని వెనువెంటనే జమ అయ్యేలా చూస్తామని అన్నారు. ఈ పంట నమోదు ఆన్లైన్ అగుటవలన వ్యవసాయ రంగంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్రతి రైతు టెక్నాలజీని ఉపయోగించి వ్యవసాయం చెయ్యాలని, డ్రోన్లు, ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలు సబ్సిడితో పొందవచ్చునని తెలిపారు. 40 డ్రోన్ల పంపిణీ లక్ష్యానికి గాను 52 డ్రోన్లు రైతులకు అందించామన్నారు. పకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వెయ్యాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం పొందవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్య వంతమైన సమాజాలుగా తీర్చిదిద్దుటకు రైతులు తమ వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. వ్యవసాయం చేయాలంటే ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందుపుచ్చుకుని ప్రతి రైతు లాభసాటి వ్యవసాయాన్ని చేసుకోవాలని సూచించారు. కోకో, ఆయిల్ ఫామ్ లు వేసుకుని రైతులు అధిక లాభాలు పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ, సహకారాలు అందించుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. నూజివీడు మామిడికి ఉన్న ఇబ్బందులను తొలగించి నూజివీడు మామిడి బ్రాండు ఇమేజీని మరింత పెంచేలా కృషి చేస్తామని, మామిడి రైతులకు 30 లక్షల ఫ్రూట్ కవర్లు అందిస్తున్నామన్నారు. అన్నారు. జిల్లాలో 500 వుడ్ ప్రాసెసింగు యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించమని, యువతీ, యువకులు ముందుకు రావాలని, కావలసిన మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో రైతులు పండిస్తున్న లేదా తయారు చేయుచున్న సేంద్రియ సహజ సిద్ధమైన ఉత్పత్తులు రైతు వివరాలను ఆన్లైన్ ప్లాట్ఫామ్ (వెబ్ పోర్టల్) "ఏలూరు రైతు సంపద". ఈ పోర్టల్ నందు పొందుపరచడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆన్లైన్ ప్లాట్ఫామ్ (వెబ్ పోర్టల్) "ఏలూరు రైతు సంపద" ఈ పోర్టల్ ను వినియోగించు కోవాలని కోరారు. ఈ పోర్టల్ నందు సింద్రీయ మరియు సహజ సిద్ధమైన వివిధ రకాల బియ్యం, తేనే, పసుపు, మిరియాలు, పచ్చళ్ళు, గృహ వినియోగ వస్తువులు ఉంచటం జరిగినది. ఆసక్తి కలిగిన వారు ఈ లింకు https://www.eluraryrythusampada.in / ద్వారా క్రయవిక్రయాలు జరపవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష, ఉద్యానవన శాఖ అధికారి షాజా నాయక్, ఎంఐపి పీడీ రామ్మోహన్, ఎంపిపి కె. భవాని, సర్పంచ్ రాధిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, ఉద్యానవన రైతులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి పార్థసారధి, కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు.

# పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్

ప్రజలకి చేరువ

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్‌తో కలిసి ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు ఎమ్మెల్యేకు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, జరుగుతున్న పనుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై సవివరంగా చెప్పారు.ముఖ్యంగా స్పిల్‌వే, గేట్ల అమరిక, కాలువల నిర్మాణం, మిగిలిన పనులపై చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఎమ్మెల్యే ఈ పనులను సమీక్షిస్తూ నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రాజెక్టుగా నిలుస్తుందని అన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి అవసరాలను కూడా తీర్చగల గొప్ప ప్రాజెక్టు ఇదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు





పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన నిధులను సమకూర్చి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పోలవరం ప్రాజెక్టు పూర్తయితే గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సాగునీరు అందుతుందని, రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలవరం టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

**– మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు**



ప్రజలకి చేరువ

బుట్టాయగూడెం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాలరాజు గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా పెట్టుకొని కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు.. రాబోయే 10వ తరగతి పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు,మంచి మార్కులు, మంచి ర్యాంకులు సాధించి ఉన్నత చదువులు అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి తమ తల్లిదండ్రులకు, గురువులకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు...అలాగే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని కోరుతూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు బాలరాజు తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఎమ్మెల్యే సాయం

**– ల్యాప్ టాప్ అందించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి.**




ప్రజలకి చేరువ

తల్లిదండ్రులు లేని ఓ పేదవిద్యార్థికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అండగా నిలిచారు.ద్వారకాతిరుమల మండలం సి.హెచ్. పోతేపల్లి గ్రామానికి చెందిన బక్క తరుణ్ విష్ణు కుమార్ అనే నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి జీవితం ఎంతో విషాదకరం. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, ఎంతో కష్టపడి పెంచిన తల్లిని కూడా ఇటీవల కోల్పోయాడు. తల్లిదండ్రులు లేక అనాథగా మిగిలిన ఆ విద్యార్థి చదువు కొనసాగించడం చాలా కష్టంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు అతన్ని చేరదీశారు.భవిష్యత్తు ఆగిపోకూడదని భావించి, తన సొంత నిధులతో కాలేజ్ ఫీజు చెల్లించి, చదువుకు ఎంతో అవసరమైన ల్యాప్ టాప్‌ను కూడా అందజేశారు.ఒక అనాథ విద్యార్థికి అండగా నిలిచి, అతని భవిష్యత్తుకు వెలుగునిచ్చిన ఆ ఎమ్మెల్యే చేసిన సాయం నిజంగా మనసును తాకే విషయమని, నియోజకవర్గ వర్గానికే ఆదర్శమని ఎమ్మెల్యే ను స్థానికులు కొనియాడారు.

# 20ఏళ్లు కష్టపడితే 80ఏళ్లు ఉజ్వల భవిష్యత్తు

**– గుడ్ టచ్...బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించిన ఏఎస్పీ ఆర్.సుస్మిత**

ప్రజలకి చేరువ



చింతలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత పలు అంశాలలో అవగాహన కల్పించారు. 20 ఏళ్లు కష్టపడితే, 80 ఏళ్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు.తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.రానున్న బోర్డు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలంటే సబ్జెక్టు లపై పట్టు సాధించాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం జ్ఞాన సముపార్జనకే వాడాలని, సోషల్ మీడియా మాధ్యమాల కు దూరంగా ఉండాలని కోరారు. టెక్నాలజీకి బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉపయోగించుకునేలాగా ప్యాడ్ పెన్నులను విద్యార్థిని విద్యార్థులకు అంద చేసినారు చిన్నారులు, బాలికలకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా అసౌకర్యం కలిగితే తక్షణమే డయల్ 112 కు సమాచారం అందించాలని పోలీస్ అధికారులు సహాయం అందిస్తారని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఎస్.ఐ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.